విద్యార్థులను విధిగా కళాశాలకు పంపాలి

దిలావర్‌పూర్, డిసెంబర్ 4: తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా కళాశాలకు పంపాలని కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ అన్నారు. బుధవారం దిలావర్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు వారికి కావాల్సిన పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్ సౌకర్యం, సైన్స్ విద్యార్థులకు ఈఏపీసెట్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

కుంటాల, డిసెంబర్ 4: కల్లూరు గ్రామంలోని యశోద గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను బుధవారం నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటసాయిప్రసాద్, ఏపీఎం అశోక్, సీసీ పెంటన్న, ఎంఎస్ అధ్యక్షురాలు లక్ష్మి, ఏపీఎం అశోక్, వీఏవోలు పాల్గొన్నారు.

నేడు బైక్ ర్యాలీ

భైంసా, డిసెంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలను నిరసిస్తూ గురువారం భైంసాతో పాటు మండలాల్లో బైక్ ర్యాలీ తీస్తున్నట్లు ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఎస్ఎస్ జిన్నింగ్ మిల్లులో భారీ జనసభ ఉంటుందని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చార్జిషీట్ విడుదల

ముథోల్, డిసెంబర్ 5 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెల్లదీస్తున్నదని బీజేపీ ప్రోగ్రాం ముథోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్ బాబు అన్నారు. బుధవారం ముథోల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సాగౌడ్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, శ్రీనివాస్, లింబ పోతన్న, మల్లేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 4 : ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి అయ్యన్నగారి భూమయ్య ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల గారడీని నిరసిస్తూ ఖానాపూర్‌లో రాథోడ్ రితేశ్ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ తీసి నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, ఆకుల శ్రీనివాస్, సంతోష్, మహేందర్, వెంకటేశ్, రాజశేఖర్, శ్రీనివాస్, రవీందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

తాత్కాలిక ఉద్యోగ భర్తీకి ఆహ్వానం

ముథోల్, డిసెంబర్ 4 : ముథోల్‌లోని కేజీబీవీలో తాత్కాలికంగా భౌతిక శాస్త్రంలో బోధించుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ అధికారి ఫరాత్ బేగం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు ఎమ్మెస్సీ బీఈడీ, బీఎస్సీ బీఈడీ ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8978375156 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పత్తి కొనుగోళ్లు నిలిపివేత

బోథ్, డిసెంబర్ 4 : బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో సీసీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పత్తి కొనుగోళ్లను గురువారం నుంచి ఆదివారం వరకు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు. బోథ్‌లోని స్వప్న, రాఘవేంద్ర, సాయి దత్త, పొచ్చెరలోని శ్రీ సాయిబాబా, నేరడిగొండలోని శ్రీదర్శిని ఇండస్ట్రీలో పత్తి నిలువలు అధికంగా ఉన్నందున తాత్కాలికంగా కొనుగోలు నిలిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 9 నుంచి యథావిధిగా పత్తి కొనుగోలు ఉంటాయని, రైతులు గమనించాలని కోరారు.

టీజీటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జైనథ్, డిసెంబర్ 4: జైనథ్‌లోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్లం విషయం బోధించడానికి టీజీటీ పోస్టు భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ రాము ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రతిపాదికన (హవర్లీ బేస్డ్) పని చేయడానికి ఆంగ్లంలో పీజీ బీఈడీ పూర్తి చేసి టెట్ అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 7వ తేదీలోగా పాఠశాలలో తగు పత్రాలు అందజేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డెమో ద్వారా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 4: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు దేహ దారుఢ్యానికి దోహదపడుతాయని డీఐఈవో పరశురాం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు ప్రారంభించారు. అనంతరం కళాశాలలో తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరుశాతం పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ హమీద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంతోష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించాలి

ఎదులాపురం, డిసెంబర్ 4 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి హిందువు ఖండించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్‌లో హిందూ ఐక్య సమితి ఆధ్వర్యంలో సంఘీభావ సభ నిర్వహించారు. కార్యక్రమంలో గోపాకృష్ణమఠం పీఠాధిపతి యోగానంద సరస్వతి, బీజేపీ, హిందూ ఐక్య సమితి నాయకులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది

ఇచ్చోడ(సిరికొండ), డిసెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని బీజేపీ మండలాధ్యక్షుడు అముల్ అన్నారు. సిరికొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రూ.2 లక్షలు ఉన్న రైతులకు రుణమాఫీ చేయకపోతే ధర్నా చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాంపూర్ మాజీఉప సర్పంచ్ ప్రహ్లాద్, నాయకులు గంగాధర్, బాలాజీ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

దిలావర్‌పూర్, డిసెంబర్ 4: న్యూలోలం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని బుధవారం డీఎల్పీవో రమేశ్ మండల అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడి నుంచి దిలావర్‌పూర్ గ్రామంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో గోవర్ధన్, ఎస్ఐ సందీప్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

PANCHSHEEL INSTITUTE OF EDUCATION
Gajulpet, Street PO:Nirmal - 504106, Dist.Nirmal TS
D.El.Ed MANAGEMENT SEATS ARE AVAILABLE ENGLISH MEDIUM
Seats Available under Management Quota
D.El.Ed course for the Academic year 2024-2025
Seats will be filled as per DEECET-2024.
Contact Number: 9948808786
Sd/- Correspondent

లీకేజీలపై పట్టింపేది?

ఖానాపూర్ టౌన్: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట రోడ్డుపై ప్రవహిస్తున్న తాగునీరు

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 4: ఖానాపూర్‌లోని పలు కాలనీల్లో మిషన్ భగీరథ పైపులైన్లకు లీకేజీ ఏర్పడి పెద్ద ఎత్తున తాగునీరు వృథా అవుతున్న పట్టించుకునే వారు కరువయ్యారు. స్థానిక సబ్‌రిజిస్టార్ కార్యాలయం ముందు, డీజీబీ బ్యాంక్ ప్రక్కన వారం రోజుల నుంచి మిషన్ భగీరథ పైపులైన్ల నుంచి లీకేజీ అయిన నీరు రోడ్డుపై ప్రవహించడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు లీకేజీల వద్ద పైపులైన్లకు మరమ్మతులు చేసి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగోన్నతితో రెట్టింపు బాధ్యతలు

ఎస్ఐగా ఉద్యోగోన్నతి పొందిన శ్రీనివాస్ భుజాలపై చిహ్నాన్ని అలంకరిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

ఎదులాపురం, డిసెంబర్ 4 : ఉద్యోగోన్నతి పొందిన ప్రతి ఒక్కరూ మరింత ఉత్సాహంగా విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. ఏఎస్ఐ పీ శ్రీనివాస్ ఎస్ఐగా ఉద్యోగోన్నతి పొందారు. బుధవారం ఆదిలాబాద్‌లోని పోలీసు ముఖ్య కార్యాలయంలో ఆయనకు ఎస్పీ ఉద్యోగోన్నతి స్టార్ చిహ్నాన్ని భుజాలపై అలంకరించి అభినందించారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రమేశ్, సిబ్బంది గణేశ్ పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో ఎన్నికల సందడి



ఓటు హక్కు వినియోగించుకుంటున్న రైల్వే ఉద్యోగి

ఎదులాపురం, డిసెంబర్ 4: ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో బుధవారం ఎన్నికల సందడి నెలకొంది. రైల్వే సికింద్రాబాద్ జోనల్ స్థాయిలో ఈ ఎన్నికలు కొన సాగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఐదు సంఘాలు పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగా ఆదిలాబాద్ పోలింగ్ బూత్‌లో 261 ఓట్లు ఉన్నాయి. ఈ ఎన్నికలు గురు, శుక్రవారాలు సైతం కొనసాగనున్నాయి. ఎన్నికల నేపథ్యంలో రైల్వే స్టేషన్ వద్ద రైల్వే పోలీసులతో పాటు స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

ఫిష్‌పాండ్‌ను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, డిసెంబర్ 4: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(ఐకేపీ), కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ క్షేత్రంలో చేపపిల్లల పెంపకం చేపడుతోందని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం ముథోల్ మండలం తరోడ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమాఖ్య సమీకృత వ్యవసాయ క్షేత్రంలోని ఫిషరీ పాండ్‌లో డీఆర్డీవోతో కలిసి చేప పిల్లలను వదిలారు. అలాగే ఐకేపీ మహిళలకు ఎడ్‌బీడ్ బ్యాంకు నుంచి ఐకేపీ సంఘాలకు మంజూరైన రూ. కోటి చెక్కును సంఘాల వారికి అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివకుమార్, ఏపీవో శిరీష, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్‌లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

డొడర్న విద్యుత్ సబ్ స్టేషన్‌కు నిధులు మంజూరు

భైంసా, డిసెంబర్ 4 : విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కుబీర్ మండలం డొడర్న గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3 కోట్ల 54 లక్షల నిధులు మంజూరైనట్లు ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం భైంసాలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంత రైతులకు విద్యుత్ పరంగా సమస్య తీరుతుందన్నారు. సమస్యను ప్రభుత్వానికి విన్నవించడంతో సబ్ స్టేషన్ మంజూరు చేయడంపై ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదవశాత్తు జిన్నింగ్ మిల్లు యజమాని తండ్రి మృతి

తగరే పరశురాం(ఫైల్)

ఇంద్రవెల్లి, డిసెంబర్ 4: ఇంద్రవెల్లి మండలం ఏమాయికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని గలియబాయి తండా గ్రామానికి చెందిన విజయలక్ష్మి జిన్నింగ్ మిల్లు యజమాని తగరే జ్ఞాన్‌సింగ్ తండ్రి తగరే పరశురాం(57) హడ్‌బాక్స్‌కు చెందిన కన్వర్ బెల్టులో ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఎడమ చేయి ఇరుకోని మృతి చెందినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. పత్తిపంటను పైకి లాగుకొని వెళ్లే కన్వర్ బెల్టు వద్ద తట్టుకున్న పత్తి పంటను తగరే పరశురాం తొలగిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తుగా పడిపోయి ఎడమ చేయి కన్వర్ బెల్టులో ఇరుకుపోవడంతో తీవ్రమైన రక్తస్రావమైంది. అక్కడ వివిధ పనులు చేస్తున్న గమనించిన కొంతమంది కన్వర్ బెల్టులో ఇరుకుపోయిన తగరే పరశురాంను అక్కడి నుంచి తొలగించారు. అప్పటికే ఆయన స్పృహ కోల్పోయి ఉండడంతో కుటుంబ సభ్యులు వెంటనే వాహనం ద్వారా జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. జిన్నింగ్ యజమాని తగరే జ్ఞాన్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

10 నుంచి ఉన్ని దుస్తుల తయారీపై శిక్షణ

మాట్లాడుతున్న శిక్షకురాలు హరిందర్

ఎదులాపురం, డిసెంబర్ 4 : ఆదిలాబాద్‌లో సాయివైకుంఠ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి రెండు నెలల పాటు ఉన్ని దుస్తులు తయారీపై శిక్షణ ఉంటుంది. పట్టణానికి చెందిన హరిందర్‌ను శిక్షకురాలిగా నియమించారు. ఈ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మరో శిక్షకురాలు పూజ రాథోడ్ తెలిపారు.

గురుకుల విద్యార్థికి ఎంసెట్‌లో ర్యాంక్

సారంగాపూర్, డిసెంబర్ 4 : చించోలి(బీ) నేషనల్ హైవే సమీపంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో చదివిన కుంటాల మండలం ఓల గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి రిజ్వాన్‌కు ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించాడు. ఆ విద్యార్థికి మంచిర్యాల జిల్లా మెమోరియల్ నర్సింగ్ కళాశాలలో సీట్ పొందాడు. విద్యార్థి రిజ్వాన్‌ను ప్రిన్సిపాల్ ప్రకాశ్, అధ్యాపకులు అభినందించారు.

తేనెటీగల పెంపకంతో ఆదాయం

● ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

ఉట్నూర్, డిసెంబర్ 4: తేనెటీగల పెంపకంతో రైతులు ఆదాయం గడించవచ్చని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. బుధవారం ఉట్నూర్‌లోని కుమ్రం భీం ప్రాంగణంలో సీడబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన తేనెకు బహిరంగ మార్కెట్‌లో చాలా డిమాండ్ ఉందన్నారు. ఆదాయంతో పాటు పది మందికి ఉపాధికి కల్పించవచ్చన్నారు. కావున గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఐటీడీఏ సహకారం అందిస్తుందన్నారు. పెంపకానికి ముందుకు వచ్చిన రైతులకు రాయితీలు సైతం ఇస్తామన్నారు. తేనెటీగల పెంపకంపై ప్రయోగాత్మకంగా అధికారులు పీవోకు వివరించారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఉద్యానవన అధికారి సందీప్ కుమార్, సీడబ్ల్యూఎస్ సంస్థ ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీనారాయణ, ట్రైనర్లు రమేశ్, శ్రీకాంత్, సిబ్బంది శ్యామల, అశోక్, తిరుపతి, దిగంబర్, కైలాస్, నాగోరావ్, దివ్యజ్యోతి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

తాంసి: బోథ్ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ధనోర గ్రామస్తులు

తాంసి, డిసెంబర్ 4 : భీంపూర్ మండలం ధనోర గ్రామంలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా చేపట్టారు. బుధవారం నేరడిగొండలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను ధనోర గ్రామస్తులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. గురువారం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. ఇక్కడ ఆలయ కమిటీ సిబ్బంది, నాయకులు ఉన్నారు.

బొర్లకుంట జాతర పోస్టర్ విడుదల

తాంసి(భీంపూర్), డిసెంబర్ 4: భీంపూర్ మండలం నిపాని గ్రామ సమీపంలో ప్రతి ఏటా నిర్వహించే దవల్ మాలిక్ దర్గాలో జరిగే బుర్లకుంట జాతర పోస్టర్‌ను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ విడుదల చేశారు. జాతర గురువారం నుంచి 7వ తేదీ వరకు జరుగుతుందని నిపాని గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే హాజరుకావాలని వారు కోరారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కేమ రాజన్న, నాయకులు మల్లెల స్వామి, షేక్ నిఖిల్, షేక్ ఇర్ఫాన్, ఆఫ్రోజ్ ఉన్నారు.

నాణ్యమైన పత్తిని అమ్మకానికి తీసుకురావాలి

బోథ్‌లో పత్తి కొనుగోలును పరిశీలిస్తున్న జేడీఎం శ్రీనివాస్

బోథ్, డిసెంబర్ 4: రైతులు నాణ్యమైన పత్తిని అమ్మకానికి తీసుకువచ్చి అధిక ధర పొందాలని మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ సూచించారు. బుధవారం బోథ్‌లోని సాయి దత్త, పొచ్చెరలోని సాయిబాబా జిన్నింగ్ ఫ్యాక్టరీలను సందర్శించారు. పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జేడీఎం మాట్లాడుతూ రైతులు పత్తిలో తేమ శాతం 8 లోపు ఉండేవిధంగా చూసుకొని అమ్మకానికి తీసుకురావాలన్నారు. నాణ్యమైన పత్తి ఉంటే సీసీఐ ద్వారా మద్దతు ధర పొందే వీలు ఉంటుందన్నారు. నాణ్యమైన పత్తిని అమ్మకానికి తీసుకువచ్చిన ఓ రైతును శాలువాతో సత్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. మార్కెట్ యార్డులో కొత్తగా చేపట్టబోయే పనుల ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. జేడీఎం వెంట మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్, చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు దుస్తులు పంపిణీ

తాంసి(భీంపూర్), డిసెంబర్ 4: భీంపూర్‌లో తహసీల్దార్ నలందప్రియ అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో డీటీ హరీశ్, ఆర్ఐ రాందాస్, ఐకేపీ సూపర్‌వైజర్లు ముంతాజ్ బేగం, విజయ, సీసీ బాలాజీ పాల్గొన్నారు.

యోగాపై ప్రత్యేక అవగాహన

బోథ్, డిసెంబర్ 4 : మర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం యోగాపై అవగాహన సదస్సు నిర్వహించారు. సొనాల ఆయుష్ యోగా ఇన్‌స్ట్రక్టర్ మునిగెల యోగిత విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించి ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల దినోత్సవం

బోథ్, డిసెంబర్ 4 : బోథ్‌లోని భవిత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఆటల్లో గెలుపొందిన వారికి ఎంఈవో కుమ్మరి పోశెట్టి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్(బీ) ప్రధానోపాధ్యాయుడు నర్సింహదాస్, ఫిజియోథెరపిస్ట్ మౌనిక, సీఆర్పీ వెంకటరమణ, ఐఈఆర్పీ భూమన్న పాల్గొన్నారు.

తలమడుగు, డిసెంబర్ 4: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మండల శాఖ విద్యాధికారి వెంకట్ రావ్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే నమోదు పరిశీలన

భైంసాటౌన్, డిసెంబర్ 4: ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే నమోదు వివరాలను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. బుధవారం భైంసా మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అధికారులను సర్వే నమోదు వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీఓ మోజంహుస్సేన్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ రికార్డులు పరిశీలన

నర్సాపూర్ (జీ), డిసెంబర్ 4 : నర్సాపూర్ (జీ)లో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ పర్యటించారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం మురుగు కాలువలు, సెగ్రిగేషన్ షెడ్డు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. గ్రామ స్థాయిలో ఈ నెల 7, 8న సీఎం కప్ పోటీలు ఉన్నందున ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీవో తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాథోడ్ కైలాస్ ఉన్నారు.

నిరుద్యోగులకు స్వయం ఉపాధిలో ఉచిత శిక్షణ

దస్తురాబాద్, డిసెంబర్ 4 : స్టేట్ బ్యాంక్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కేబీ కాంప్లెక్స్(ఉట్నూర్) ఆధ్వర్యంలో పదో తరగతి చదువుకున్న గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ మహ్మద్ గౌస్ తెలిపారు. యువతి, యువకులకు 30 రోజుల శిక్షణ కాలంలో బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్, కుట్టు మిషన్, సెల్‌ఫోన్ రిపేరింగ్, హౌజ్ వైరింగ్, ఫొటోగ్రఫీ, టూవీలర్ మెకానిక్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం ఉంటుందన్నారు.18 నుంచి 45 సంవత్సరాల లోపు ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీ లోపు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కేబీ కాంప్లెక్స్(ఉట్నూర్)లో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. మరింత సమాచారం కోసం 9949412159, 898563326, 8096093085 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎస్పీని కలిసిన హోంగార్డులు

ఎస్పీ జానకి షర్మిలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హోంగార్డులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 4: ప్రభుత్వం హోంగార్డుల సంక్షేమానికి పాటుపడుతున్నందున బుధవారం హోంగార్డులు నిర్మల్‌లో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏవో యూనిస్ అలీ, ఆర్ఐలు రమేశ్, రాంనిరంజన్, రామకృష్ణ, ఆర్ఎస్ఐ రవి కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు పంపిణీ

బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అధికారి శర్వానన్

సారంగాపూర్, డిసెంబర్ 4: మండలంలోని చించోలి(బీ) అర్బన్ పార్క్ నందు నిర్మల్ జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో బాధితులకు బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అధికారి శర్వానన్ బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. ఇటీవల వన్యప్రాణుల వల్ల పశుసంపదకు జరిగిన నష్టానికి గాను భైంసాకు చెందిన సహాదేవ్‌కు రూ.10వేలు, లక్ష్మణ్‌కు రూ. 10వేలు, సాయన్నకు రూ. 25వేలు, మామడకు చెందిన పోతారెడ్డికి రూ. 15వేలు, గంగాధర్‌కు రూ. 35వేల చొప్పున ఐదుగురికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అటవీ శాఖ అధికారి నాగినిభాను, బాసర సర్కిల్ నిఘా విభాగం ఎఫ్‌డీవో రవీందర్, నిర్మల్ డివిజన్ క్షేత్ర అధికారులు రామకృష్టారావు, శ్రీనివాస్‌రావు, రాథోడ్ అవినాశ్, వేణుగోపాల్, అనిత, ఉప అటవీ క్షేత్రాధికారులు నజీర్‌ఖాన్, సంతోష్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల ఔన్నత్యం...

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 4: నిర్మల్ పట్టణ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలో మూడు రోజుల నుంచి మతిస్థిమితం కోల్పోయి దుస్తులు లేకుండా తిరుగుతున్న మహిళకు బ్లూ కోల్ట్ సిబ్బంది దుస్తులు అందజేసి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్ సిబ్బంది అజర్‌ఖాన్, రాథోడ్ అనిల్, పట్టణ మహిళా ఎస్ఐ బిట్ల పెర్సిస్ మహిళకు దుస్తులు అందజేశారు. పోలీసులను పలువురు అభినందించారు.



మహిళకు దుస్తులు అందజేస్తున్న పోలీసులు

మీ సేవ నిర్వాహకులు సమయపాలన పాటించాలి

ఎదులాపురం, డిసెంబర్ 4: ఆదిలాబాద్ అర్బన్ తహసీల్ కార్యాలయంలో మీసేవ నిర్వాహకులతో తహసీల్దార్ శ్రీనివాస్ బుధవారం సమావేశం నిర్వహించారు. మీ సేవ నిర్వాహకులు సమయ పాలన పాటించాలని, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేయరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు వస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మీ సేవ కేంద్రం కేటాయించిన చిరునామా వద్ద మాత్రమే నిర్వహించాలన్నారు. ఆయన వెంట నాయబ్ తహసీల్దార్ విజయకాంత్, ఈడీఎం రవి ఉన్నారు.

ఆలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

దస్తురాబాద్, డిసెంబర్ 4 : ఆలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలని ఎస్ఐ శంకర్ సూచించారు. మండల కేంద్రంలోని ఆలయాలతో పాటు మండలంలోని పలు ఆలయాలను బుధవారం ఆయన సందర్శించారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. చోరీలు జరుగకుండా ఆలయాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణకు కృషి చేద్దాం

ఎదులాపురం, డిసెంబర్ 4 : అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మావల హరిత వనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో గులాబ్ సింగ్, సెక్షన్ ఆఫీసర్ అహ్మద్ ఖాన్, రేంజ్ స్టాఫ్, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సత్యవతి కోటేశ్

ఇచ్చోడ, డిసెంబర్ 4: ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సత్యవతి కోటేశ్‌ను నియమిస్తున్నట్లు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇచ్చోడ మండలం మేడిగూడ గ్రామానికి చెందిన కోటేశ్ భార్య కుమ్రం సత్యవతిని నియమించారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

తాంసి, డిసెంబర్ 4 : మండల కేంద్రంలో నెలకొన్న సమసలు పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి బుధవారం ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్, తాంసి మండల ఇన్‌చార్జి తహసీల్దార్ అభిజ్ఞాన్ మాలవీయను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న విద్యుత్ నియంత్రిక విద్యార్థులకు ప్రమాదకరంగా మారిందని, అదేవిధంగా డీఆర్డీపో ఎదుట ర్యాంపు, రోడ్డు సరిగ్గా లేకపోవడంతో డీఆర్డీపోకు వచ్చే బియ్యం లారీలు రావడానికి ఇబ్బందిగా మారి, అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనం విషయాన్ని అసిస్టెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ సుధాకర్, కిషన్ ఉన్నారు.

జాతీయ సాధన సర్వే పరీక్షా కేంద్రం తనిఖీ

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 4: నిర్మల్‌లోని జుమ్మెరాత్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జాతీయ సాధన సర్వే పరీక్షా కేంద్రాన్ని నోడల్ అధికారి హరికృష్ణతో కలిసి డీఈవో రామారావు తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈవో నాగేశ్వర్‌రావు, నాస్ రిసోర్స్ పర్సన్ నారాయణ వర్మ, పరీక్ష నిర్వాహకులు ఉన్నారు.

రబీంద్రలో ఎన్ఏఎస్ పరీక్ష

ముథోల్, డిసెంబర్ 4 : రబీంద్ర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో నేషనల్ అచీవ్‌మెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు స్టేట్ అబ్జర్వర్ సందీప్ బన్సాలే, నిర్మల్ జిల్లా అబ్జర్వర్లు విజయ్, పద్మ, స్థానిక మండల విద్యాధికారి రమణ రెడ్డి పరిశీలించారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులను ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడ పిల్లల రక్షణపై అవగాహన

సోన్, డిసెంబర్ 4: సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భరోసా సెంటర్ షీటీం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రణాళికంగా చదువుకొని పట్టుదలతో కష్టపడి లక్ష్యాన్ని సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్మార్ట్ ఫోన్‌తో కలిగే అనార్థాలను కళాజాత బృందంచే పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్ఐ సుమాంజలి, హెడ్ కానిస్టేబుల్ లింగయ్య, అశోక్, షేక్ అహ్మద్, కానిస్టేబుల్ రాధిక, సవిత, రజిత, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో సేవాలాల్ జయంతి



పూజ చేస్తున్న బంజారా నాయకులు

ఇచ్చోడ, డిసెంబర్ 4: మండల కేంద్రంలోని సేవాలాల్ చౌక్‌లో డాక్టర్ నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా కుల పెద్దలు రాథోడ్ శివలాల్ నాయక్, హన్ ఉత్తమ్ సింగ్, జాదవ్ రమేశ్, జాదవ్ బలరాం నాయక్, హన్ బాబుసింగ్, భాను, ధరమ్‌సింగ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ విగ్రహం



భూమి పూజ చేస్తున్న ఎంఈవో ముత్యం, పూర్వ విద్యార్థులు

కుంటాల, డిసెంబర్ 4 : కుంటాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2004-05 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సుమారు రూ.లక్ష వెచ్చించి సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని సంకల్పించారు. దీనికోసం బుధవారం పాఠశాల ఆవరణలో భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ముత్యం, పూర్వ విద్యార్థులు శివ ప్రసాద్, రమణ, చరణ్, ప్రణయ్, వినోద్, రమేశ్, గజేందర్, దినేశ్ పాల్గొన్నారు.